కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 20 మార్చి 2025
సంపుటి: 14, సంచిక: 347 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## స్వర్ణాంధ్రకు బిల్ గేట్స్ సహకారం



అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చ
బిల్ గేట్స్‌తో చంద్రబాబు భేటీ

2




## పిల్లలను విక్రయించిన ముఠా అరెస్ట్

2

# ఉన్నంతలో... న్యాయం చేశాం

## బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు

- పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం
- ఆరు గ్యారెంటీలు అమలు లక్ష్యంగా బడ్జెట్
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహలక్ష్మీ పథకం కింద రూ.5,005 కోట్లు
- స్వయం ఉపాధి మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు

హైదరాబాద్ మార్చి19 (నిఘా న్యూస్): ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే, అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ ..మిగతా 2లో



## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది
అంకెలు ఎందుకు
ఆగమాయ్యాయో చెప్పు
బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్



2

## ఇందిర గిరి జల వికాసం

కొత్త పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం

2



## 6 గ్యారంటీలకు కాంగ్రెస్ మంగళం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్ మార్చి19(నిఘా న్యూస్): అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ..మిగతా 2లో



## కోతల్లో బీఆర్ఎస్‌ను మించిన కాంగ్రెస్

బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం
పొంతన లేని కేటాయింపులతో గారడీ
ఆరు గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం
కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

2

## హైకోర్టులో రేవంత్, కేటీఆర్‌లకు ఊరట

ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత



హైదరాబాద్ మార్చి19 (నిఘా న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ..మిగతా 2లో

## 2.10 లక్షల కోట్లకు చేరుకున్న... యూపీఐ లావా దేవీలు

రెండు వేల కంటే తక్కువ లావా దేవీలకు ఎలాంటి ఛార్జీ ఉండదు
పాడిపరిశ్రమకు గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్లు
అసోంలో రూ.10,601 కోట్ల పెట్టుబడితో యూరియా కాంప్లెక్స్
మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం
కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ మార్చి19 (నిఘా న్యూస్): పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కెబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ..మిగతా 2లో




## నాడు కూల్చివేశారు... నేడు దగ్గరుండి కట్టిస్తున్నారు

సీలింగ్ భూములను మాయం చేస్తున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు
రెవెన్యూ కనుసైగల్లో సర్వేనంబర్ 1,10,11లో సీలింగ్ భూములు మాయం
అధికారులు అత్యుత్సాహం అధికార పార్టీ మెప్పుకోసమా..?
మేడిపల్లి రెవిన్యూ అధికారుల నిర్వాకం
సర్వే రిపోర్ట్ అమలయ్యేనా.. హైడ్రా దృష్టి సారించేనా..!

2

## పేదలే లక్ష్యంగా హైడ్రా కూల్చివేతలు

హైకోర్టు మండిపాటు

# విద్యావ్యవస్థను పతనం చేసిన వైసీపీ



బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం నిషేధం
నాణ్యమైన విద్యను అందించేలా పక్కాగా చర్యలు
మండలిలో విద్యావ్యవస్థపై వాడీవేడీ చర్చ
మంత్రి లోకేశ్, బొత్స మధ్యమాటల యుద్ధం

అమరావతి మార్చి19 (నిఘా న్యూస్): పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడు-నేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ..మిగతా 2లో

## వైకాపాకు ఎమ్మెల్సీ మర్రి రాజీనామా

రాజీనామా పత్రం స్పీకర్‌కు అందజేత
పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన



అమరావతి మార్చి19 (నిఘా న్యూస్):: వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి ..మిగతా 2లో



## ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

సీఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు
సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ
సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2



## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం
తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం
సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

# కల్తీ ఆహారంపై కొరడా ఝులిపించండి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మార్చి 19 (నిఘా న్యూస్):** జిల్లాలోని ప్రైవేటు ప్రభుత్వ హాస్టళ్లు హెూటళ్లు ఆహారం తయారు చేసే కేంద్రాల్లో విరివిగా తనిఖీలు చేసి ఆహార నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యతపై ఫుడ్ సేఫ్టీ జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆహార కల్తీ, నాసిరకమైన ఆహారం తయారు చేయడం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో అనుబంధ శాఖల సమన్వయంతో కొన్ని బృందాలను నియమించు కోవాలని, వాటి ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా హెూటళ్లు, ఐస్ పాయింట్లు, పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేయాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకి సరఫరా అవుతున్న ఆహార వస్తువులు, వంటకు వినియోగిస్తున్న



సరుకులను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో చిరు తిండి అమ్మకాలు సాగిస్తున్న చిన్న వ్యాపారుల వివరాలు సేకరించాలని, ఆహారం తయారు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆహార సంబంధిత వ్యాపారం చేస్తున్నవారు, నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహారం అమ్మకాలు సాగించే చోట పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం వినియోగదారులకు అందజేయాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆధ్వర్యంలో నడుస్తున్న ఆహార తయారీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. హెూటల్లు, హాస్టల్లో వంటగది, వాష్ ఏరియా శుభ్రంగా ఉంచాలని సూచించారు. వీధి అమ్మకం దారులకు ఫడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సునీత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుజాత, డిడబ్ల్యూఓ సబిత, డిఎస్ఓ శ్రీనివాస్, డీఏవో భాగ్యలక్ష్మి, డిఇఓ జనార్ధన్ పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో కార్పొరేటర్ శాంతి సమావేశం



**నాచారం, మార్చ్ 19 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ వార్డు కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో కార్పొరేటర్ శాంతి సమావేశం అయ్యారు. ప్రతి ఒక్క ముస్లిం భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనలతో సంతోషంగా జరుపుకునే పండుగ రంజాన్ పండుగ. రంజాన్ మాసంలో నాచారంలోని తొమ్మిది మసీదుల వద్ద ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని వారి మసీదుల వద్ద ఉన్న సమస్యలను మసీదు పెద్దలు కార్పొరేటర్ కు వివరించారు. ఇదే సమయంలో ప్రభుత్వం నుండి ప్రతి సంవత్సరం వచ్చే ఇఫ్తార్ విందుల ఖర్చు కోసం రెండు మసీదులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ లోని మసీదుల ప్రెసిడెంట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం



**మహేశ్వరం, మార్చి 19 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ నాయకుడు కోటగాళ్ల రంజిత్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు చారిత్రక ఘట్టాలు చోటు చేసు కున్నాయన్నారు. న్యాయ సమ్మతంగా సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని, బీసీ హక్కులకు చట్టబద్ధత కల్పించే కీలక బిల్లు బీసీలకు 42 రిజర్వేషన్ ప్రవేశపెట్టిందన్నారు. ఎస్సీల హక్కులను పరిరక్షిస్తూ, వర్గీకరణకు చట్టరూపం ఇవ్వడం ద్వారా సమాజంలో సామాజిక న్యాయానికి మరింత బలమైన మద్దతుగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిందన్నారు. యువత భవిష్యత్తుకు బలమైన అడుగు %-% రాజీవ్ యువ వికాసం యువతకు స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ, భవిష్యత్తును మెరుగుపరచే దిశగా కొత్త పథకం ఆవిష్కరణ చేసిందన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

### పోలీస్ కమిషనర్ డాక్టర్.బి.అనురాధ



**సిద్దిపేట, మార్చి 19 (నిఘా న్యూస్):** పదవ తరగతి పరీక్షల సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, సిద్దిపేట సిపి అనురాధ ఆదేశించారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ ప్రజలు గుమికూడా వద్దు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## బడ్జెట్ లో బలహీన వర్గాలకు పెద్దపీట

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి



**పెబ్బేరు, మార్చి 19 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర బడ్జెట్ అనేక రంగాలకు చేతివృత్తులకు పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 24.439 కోట్లు వ్యవసాయ రంగానికి 23.373 కోట్ల రూపాయలు నీటిపారుదల రైతు భరోసాకు 18 వేల కోట్లు ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధితో పాటు సాగు విస్తరణ పెరుగుతుందని వివిధ రంగాలకు కేటాయించిన నిధులలో ఆ రంగాలు మరి ఎంతో అభివృద్ధి చెందుతాయని పేద మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ తో మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు

## ఆస్తి పన్ను చెల్లించకుంటే చర్యలు తప్పవు




**బాలాపూర్, మార్చ్ 19 (నిఘా న్యూస్):** కార్పొరేషన్ పరిధిలోని చెల్లింపుదారులు ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించి సహకరించాలని, పెండింగ్ లో ఉన్న ట్యాక్స్ లు వెంటనే చెల్లించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకుంటామని శానిటేషన్ ఇన్స్పెక్టర్ వి యాదయ్య తెలిపారు. బుదవారం ఇంటి పన్ను చెల్లించని వారి ఇళ్ల డ్రైనేజీ లైన్ బ్లాక్ చేయాలని కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. 31వ డివిజన్ లో షటర్లు బంద్ చేయించడంతో బకాయి ఉన్న రూ 38 వేల 6 వందలు చెల్లించారని ఆయన తెలిపారు.

## ప్రమాదాలకు నిలయంగా అంబర్ పేట లక్కీ కేఫ్ చౌరస్తా

### వాహనాలు అదుపుతప్పి కిందపడి గాయాల పాలవుతున్న వాహనదారులు



**అంబర్ పేట, మార్చ్ 19 (నిఘా న్యూస్):** అంబర్ పేట శ్రీ రమణ చౌరస్తాకు సమీపంలోని లక్కీ కేఫ్ మూడు రోడ్ల కూడలి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. శ్రీ రమణ చౌరస్తా, అనంతరాం నగర్ కాలనీ నుంచి వచ్చే వాహనాలు, పాదచారులు ఈ కూడలి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల వరద నీటి కాల్వ ఏర్పాటు కోసం జిహెచ్ఎంసి సిబ్బంది ఈ కూడలిలో భారీ గోతులు తీసి పైప్ లైన్ వేశారు. అయితే పైప్ లైన్ పనులు పూర్తయిన తర్వాత గోతులను ఎగుడు దిగుడుగా పూడ్చిన సిబ్బంది రోడ్డుపై పేరుకు మట్టిని ఇంతవరకు తరలించలేదు. దీంతో కూడలి మీదుగా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మట్టిలో టైర్లు కూరుకుపోయి అదుపుతప్పి వాహనాలు కింద పడుతూ వాహనదారులు గాయాల పాలవుతున్నారు. అదేవిధంగా నడుచుకుంటూ వెళ్లేవారు సైతం కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల అనంతరామ్ నగర్ లో నివసించే శేఖర్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ లక్కీ కేఫ్ కూడలిలో కిందపడి ఆయన కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అదేవిధంగా పలువురు మహిళలు నడుచుకుంటూ వెళ్తూ ప్రమాదవశాత్తు కింద పడి గాయాల పాలయ్యారు. దీనికి తోడు ఈ కూడలిలో ఆటోల అక్రమ పార్కింగ్ వాహనాల రాకపోకులకు తీవ్ర అంతరాయం గా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. కూడలిలో పేరుకుపోయిన మట్టిని తరలించాలని, ఆటోల అక్రమ పార్కింగ్ నివారించాలని ఇటు జిహెచ్ఎంసి, అటు ట్రాఫిక్ పోలీసులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



**అంబర్ పేట, మార్చ్ 19 (నిఘా న్యూస్):** మంచినీటి లో ప్రెషర్ సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. డివిజన్ పరిధిలోని అహ్మద్ నగర్ లో ప్రెషర్ నీటి సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టి తీసుకురావడంతో దీనిపై స్పందించిన కార్పొరేటర్ జలమండలి అధికారులను అక్కడికి పిలిపించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సమస్య భవిష్యత్తులో తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగు సతీష్ గౌడ్, మహమ్మద్ మోసిన్, షేక్ రఫీక్, మహమ్మద్ అజార్, డాక్టర్ మమ్మద్ పాషా, షేక్ నిజాం, ట్రక్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తులను రక్షించు కునేందుకే

### ఒవైసీ బ్రదర్స్ విమర్శలు



**పహాడీషరీఫ్, మార్చి 19 (నిఘా న్యూస్):** తెలంగాణాలో అధికారంలో ఉన్నా పదేండ్లలో బి ఆర్ ఎస్ పార్టీని, నాటి ముఖ్యమంత్రి కె సి ఆర్ ని దేశ్ కె నేత అని నిత్యం పొగడ్తలతో ముంచెత్తిన అక్బరుద్దీన్ ఓవైసి అసెంబ్లీ సాక్షిగా బి ఆర్ ఎస్ పార్టీ పై విమర్శలు చేయడం ఆయన ద్వంద్వ వైఖరికి దిగజారుడు తనానికి నిదర్శనమని జల్పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్ అన్నారు. అక్బరుద్దీన్ ఓవైసి తన ఆస్తులను రక్షించుకోవాడానికి అసెంబ్లీలో చేస్తున్న విన్యాసాలు చూసి పాత బస్తీ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. గత ఆరు దశబ్దాల మజ్లిస్ పార్టీ కుటుంబ పాలనతో పాత బస్తి ప్రజలు విసిగిపోయారన్నారు. మజ్లిస్ పాలనలో పాత బస్తీలోని ముస్లింలు ఆర్థికంగా,విద్యాపరంగా వెనకబాటుకు గురైతే మరోపక్క ఓవైసి కుటుంబం ఆస్తులు వేల కోట్లకు ఎలా పెరిగాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైద్రాబాద్ నగరం నలు మూలల అభివృద్ధి సాధిస్తుంటే మజ్లిస్ పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న పాత బస్తీలోని ఏడు నియోజకవర్గాల్లో కనీస వసతులు లేక ప్రజలు దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అదధికారంలోకి వస్తే ఆ ప్రభుత్వంతో జతకట్టడం మజ్లిస్ కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. దేశంలో తమకంటూ ఒక మేనిఫెస్టో లేని ఏకైక పార్టీ మజ్లిస్ పార్టీ యేనని ఏద్దేవా చేశారు. ఆయన ద్వంద్వ వైఖరికి దిగజారుడు తనానికి నిదర్శనమని జల్పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్ అన్నారు. అక్బరుద్దీన్ ఓవైసి తన ఆస్తులను రక్షించుకోవాడానికి అసెంబ్లీలో చేస్తున్న విన్యాసాలు చూసి పాత బస్తీ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. గత ఆరు దశబ్దాల మజ్లిస్ పార్టీ కుటుంబ పాలనతో పాత బస్తి ప్రజలు విసిగిపోయారన్నారు. మజ్లిస్ పాలనలో పాత బస్తీలోని ముస్లింలు ఆర్థికంగా,విద్యాపరంగా వెనకబాటుకు గురైతే మరోపక్క ఓవైసి కుటుంబం ఆస్తులు వేల కోట్లకు ఎలా పెరిగాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైద్రాబాద్ నగరం నలు మూలల అభివృద్ధి సాధిస్తుంటే మజ్లిస్ పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న పాత బస్తీలోని ఏడు నియోజకవర్గాల్లో కనీస వసతులు లేక ప్రజలు దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అదధికారంలోకి వస్తే ఆ ప్రభుత్వంతో జతకట్టడం మజ్లిస్ కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. దేశంలో తమకంటూ ఒక మేనిఫెస్టో లేని ఏకైక పార్టీ మజ్లిస్ పార్టీ యేనని ఏద్దేవా చేశారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**కూకట్ పల్లి, మార్చి 19 (నిఘా న్యూస్):** 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మ చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హెూటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయి అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తిచేస్తామని అన్నారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ను మళ్లిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తిచేస్తూన్నామని తెలియచేసారు. ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, కుమార్, రామకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**ఘట్ కేసర్, మార్చి 19 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కల్పన పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన పోచారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు. మేడ్చల్ జిల్లా శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి చామకూర కల్పన పెళ్లిరోజు వేడుకలను బోయిన్పల్లిలోని నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పోచారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో వి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కదలి వెళ్లి మాజీ మంత్రి ప్రస్తుత మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, చామకూర కల్పనల పెళ్లిరోజు సందర్భంగా వారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ విఆర్ఎస్ పార్టీలో మంత్రిగా పని చేసినటువంటి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గం వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, దాంతో పాటు పోచారం మున్సిపాలిటీ మంచి అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని వారు తెలిపారు. ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి అక్రమలి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కోరుకొండ, మార్చి 19 (నిఘా న్యూస్):** బూరుగుపూడి గేట్ వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులలో సీతానగరం మండలం ముగ్గళ్ల గ్రామానికి చెందిన వేములపల్లి దుర్గ దేవి, పురుషోత్తమపట్నం గ్రామానికి చెందిన ఐనంపూడి వెంకట కృష్ణ సత్యనారాయణ కోరుకొండ మండలం మధురపూడి గ్రామానికి చెందిన తిరుమలనాధుని వీరమణి కి రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామానికి చెందిన పంచీకట్ల లోవరాజు నందరాడ గ్రామానికి చెందిన బోళ్ల వెంకటరామారావు లు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం అయిన ఖర్చులను రుడా చైర్మన్, రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో 4,32,231-మంజూరు చేశారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో అందచేసినట్లు రుడా చైర్మన్, రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ , రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు.

## మహిళా భవన్ పనులను పర్యవేక్షించిన బన్నాల



**చిలుకా నగర్, మార్చి 19 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని మహిళా భవన్ శిధిలావస్థకు చేరిందని, వర్షాకాలంలో స్లాబ్ పైనుంచి కురుస్తుందని, పాడైపోయిన కిటికీల, తలుపుల మరమ్మత్తు చేయాలని, కరెంటు వ్యవస్థ కూడా పూర్తిగా షార్ట్ సర్క్యూట్ అయ్యి కరెంట్ లేక ఇబ్బంది పడుతున్నామని, గ్రౌండ్ ఫ్లోర్ లో స్కూల్ పిల్లలకు విద్యుత్ సప్లై లేక ఇబ్బంది అవుతుందని, బిల్డింగ్ మొత్తానికి కొత్త పెయింట్ వేయించాలని స్కూల్ ప్రిన్సిపల్ చెప్పిన వెంటనే పైన వివరించిన పనులకు ప్రతిపాదనలు పంపించి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సహకారంతో శాంక్షన్ చేయించి కాంట్రాక్టర్ ద్వారా జరుగుతున్న పనులను బుధవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా మాట్లాడుతూ మహిళా భవన్ శిధిలావస్థకు చేరిందని చెప్పిన వెంటనే మహిళా భవన్ ను రిపేర్ పనులన్నీ పూర్తి చేయించామని తెలుపుతూ భవనాన్ని మళ్ళీ ఉపయోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి.ఇ.వెన్నెల్ గౌడ్ ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, ఎద్దుల కొండల రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ శ్యామ్,బాలు మౌలాలి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ క్రీడల్లో పాల్గొన్న ఆదర్శ విద్యార్థి



పెబ్బేరు, మార్చి 19 (నిఘా న్యూస్): ఈ నెల 14,15,16 తేదీలలో వనపర్తిలో జరిగిన 68 వ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలుర విభాగంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జట్టు తరపున పెబ్బేరు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఆయాన్ 7వ తరగతి విద్యార్థి పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జట్టును రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడానికి ప్రముఖ పాత్ర పోషించాడని ప్రిన్సిపాల్ డా. తూర్పింటి నరేశ్ కుమార్ తెలిపారు.ఆయాన్ ను ప్రిన్సిపాల్ డా. తూర్పింటి నరేశ్‌కుమార్,పి.డి కమలాకర్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం



కోరుకొండ, మార్చి 19 (నిఘా న్యూస్): కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ టి .శ్యాంసుందర్, తన సిబ్బంది కలిసి జంబు పట్టణం గ్రామ శివారు వాహనాలు తనిఖీ చేయుచుండగా, ఏపీ జీరో ఫైవ్ టిబి 44 79 నంబరు గల బలోరో వ్యాన్ లో 50 కేజీలు విలువ కలిగిన సుమారు 30 బ్యాగులు సుమారు 1500 కేజీల రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం, బొలెరో వ్యాన్ సీజ్ చేసి కాపవరం గ్రామానికి చెందిన తలారి వీరబాబు అనే వ్యక్తిని అదుపులో తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరుకొండ సబ్ ఇన్స్పెక్టర్ టి .శ్యాంసుందర్ తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



కూకట్ పల్లి, మార్చి 19 (నిఘా న్యూస్): 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మారెమ్మ నగర్లో నివసించే రజని(56) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు.

## పేదలకు రంజాన్ తోఫా పంపిణి



మద్దూర్, మార్చి 19 (నిఘా న్యూస్): పట్టణ కేంద్రంలోని ఆర్ఎంపీ డాక్టర్ టిప్పు హస్పిటల్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా (రేషన్ సరుకులు) ఆయన పంపిణీ చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని దాదాపు 30 మంది నిరుపేద కుటుంబలకు చెందిన వితంతు మహిళలకు రేషన్ సరుకులను ఆర్ఎంపీ డాక్టర్ టిప్పు అందజేశారు. ఈ కార్యక్రమం ముందు ముందుగా భవిష్యత్తులో కొనసాగుతుందని ఆయన తెలిపారు. రంజాన్ మాసంలో రేషన్ సరుకులు పంపిణీ చేయడం ఆనందాన్ని, సంతోషాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వాసులు జబ్బార్, అఫ్సర్, నిరుపేద ముస్లిం మహిళలు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 36 లక్షలతో తైబజార్ ను కైవసం చేసుకున్న అమృత




తూప్రాన్, మార్చి 19 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో తై బజార్, పశువుల సంత వేలంపాట బహిరంగ సభను తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ ప్రజలు సకాలంలో చేరుకొని పాటను వీక్షించారు. మున్సిపల్ కమిషనర్ మేనేజర్లు వేలం పాటను నిర్వహించగా ఇందులో 36 లక్షల 20 వేల రూపాయల వేలం పాటపాడి అమృత తై బజార్ బజారును కైవసం చేసుకోవడం జరిగింది. రెండవ స్థానంలో గణేష్ నిలుచున్నారు. అమృత తైబజార్ ను కైవసం చేసుకోవడంతో అధికారికంగా ప్రకటించారు. పశువుల సంత గవర్నమెంట్ బడ్జెట్ పాటకు అనుకూలంగా లేకపోవడంతో దానిని తాత్కాలికంగా నిలిపి వేశామని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మేనేజర్ రఘువరన్ వెల్లడించారు.

## విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పెన్నులు అందజేత



ధర్మపురి మార్చి 19 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ ఆదేశాల మేరకు నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా చైర్మన్ మిట్ట తిరుపతి, వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు,జిల్లా డైరెక్టర్ హరీష్ గౌడ్,మండల చైర్మన్ ఇమిరి సెట్టి శ్రీనివాస్,వైస్ చైర్మన్ వేల్పుల తిరుపతి పాల్గొన్నారు.

# చేనేతలకు బడ్జెట్లో కాంగ్రెస్ మొండిచేయి

- ఎన్నికల హామీలను అమలుపరిచేందుకు రెండు వేల కోట్లు కేటాయించాలి
- తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి హనుమంతు



రాజన్న సిరిసిల్ల, మార్చి 19 (నిఘా న్యూస్): చేనేత పవర్లూమ్ పరిశ్రమకు, కార్మికుల అభివృద్ధి కోసం 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా, మొండి చేయి చూపించింది. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన సిరిసిల్లలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కార్మికులకు ఉపాధి కల్పిస్తామని, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేత కుటుంబాలను అభివృద్ధి చేస్తామని అనేక హామీలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. చేనేత పవర్లూమ్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వాటికి నిధులను కేటాయిస్తామని, రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న సిరిసిల్ల వరంగల్ మల్కాపూర్ గుండ్ల పోచంపల్లి టెక్స్ టైల్ పార్కుల అభివృద్ధితోపాటు కొత్తగా జగిత్యాల, నారాయణపేట, భువనగిరిలో మెగా పవర్లూమ్ క్లస్టర్ ఏర్పాటు, ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను మన రాష్ట్రంలోని కార్మికుల ద్వారా ఉత్పత్తి చేయిస్తాం. చేనేత, పవర్ లూమ్ పరికరాలను 90 శాతం సబ్సిడీపై అందిస్తామని, చేనేత ఉత్పత్తులను ఈ కామర్స్ లతో అనుసంధానం చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చి నేతన్నలకు హామీ ఇచ్చింది. చేనేత కార్మికులకు ఉన్న లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. నేతన్న అభయహస్తం, పొదుపునిది, నేతన్న బీమా పథకాలను అమలు చేస్తామని అదేవిధంగా మహిళా స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్న 65 వేల మంది మహిళలకు సంవత్సరానికి రెండు చీరలు చొప్పున కోటి 30 లక్షల చీరలు ఇస్తామని తద్వారా కార్మికులకు ఉపాధి కల్పించి మెరుగైన ఆదాయం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. చేనేత, పవర్లూమ్ పరిశ్రమ, కార్మికులను అభివృద్ధి చేస్తామని ఇచ్చిన ఇన్ని హామీలు అమలు కావాలి అంటే రెండు వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో 371 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకున్నది తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. 371 కోట్ల రూపాయల కొద్దిపాటి బడ్జెట్ తో, ఏ విధంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఓట్లు, సీట్లు, అధికారం కోసం హామీలు ఇవ్వడమే తప్ప కార్మికులకు ఉపాధి కల్పించి సంక్షేమం పథకాల ద్వారా అభివృద్ధి చేయాలని, ఈ బడ్జెట్ లో కేటాయింపులను చూస్తే అర్థమవుతుంది ఇప్పటికే రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి లేక 36 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి, వేలాదిమంది కార్మికులు ఉపాధి లేక కుటుంబాలను వదిలి వలసలు పోయారు. ఇటువంటి దారుణ పరిస్థితిలో ఉన్న కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వం కనికరం లేకుండా బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనం. చేనేత పవర్లూమ్ పరిశ్రమలకు, కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి హనుమంతు కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

### చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



ములుగు, మార్చి 19 (నిఘా న్యూస్): జిల్లా కేంద్రములో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల కుమారస్వామి జ్ఞాపకార్థం జిల్లా ఏరియా హాస్పటల్ ముందు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరై చలి వేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి సీతక్క మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి, వడగాలులు వీస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు.కాగా ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు వెళ్లాలని, బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని సూచించారు. అంతేకాకుండా బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవపదార్థాలను తీసుకోవాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 72 కొత్త జంటలకు..

# జ్యోతుల నెహ్రూ పెళ్ళికానుక అందజేత



జగ్గంపేట, మార్చి 19 (నిఘా న్యూస్): జగ్గంపేట నియోజకవర్గం నిరుపేద ఆడబిడ్డ పెళ్లి చేసుకుంటే 20రూపాయలు పెళ్ళికానుక గా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తానని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 209 ఆడబిడ్డ పెళ్లిళ్లకు41 లక్షల 80 వేలు ఇప్పటివరకు అందించామని. గత నెల రోజులుగా 72 వివాహాలు జరిపించగా వారందరికీ బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన వధూవరులందరికీ 20 వేల రూపాయలు చొప్పున 14 లక్షల 40 వేలు అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి ఆడబిడ్డ నా కుటుంబ సభ్యురాలుగా భావించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20 వేల పెళ్ళికాను అందిస్తున్నామని ఈ పెళ్లి కానుక అందుకోవడానికి ఒక్కటే అర్హతని మా నియోజకవర్గంలో ఆధార్ కార్డు కలిగి ఉండి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు అమ్మాయికి పూర్తి అయి ఉండాలని పెళ్లికి పది రోజుల ముందు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నవీన్ అన్నారు. ఈ యొక్క పంపిణీ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండబాబు,మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, పాఠం శెట్టి రవి, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాఠం శెట్టి మురలీకృష్ణ, పోత బత్తుల శ్రీను, బో దిరెడ్ల సుబ్బారావు, శి లామంతుల వీరబాబు, పి,వెంకటేశ్వరరావు, కొండ్రు అప్పలరాజు, మండపాక వెంకటేశ్వరరావు, సుంకర సీతారామయ్య, వెన్న వీరబాబు, కాకిలేటి రాయుడు, పొనగంటి బాబ్జి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్ర శంకరయ్య



మేడ్చల్, మార్చి 19 (నిఘా న్యూస్): లాస్ట్ బెల్ కోసం ఎదురుచూసిన సందర్భాలు, బెల్ వినగానే తరగతి గదిలో నుంచి బయటికి వచ్చిన సమయాలు అద్భుతమైన అనుభూతులు ఫ్రెండ్స్ తో ఆటలు,పాటలు, డాన్సులు ఫ్రెండ్స్ తో చిరుతిళ్ళు తింటూ గడిపిన క్షణాలు అన్నింటికీ వీడ్కోలు పలికారు 10వ తరగతి విద్యార్థులు. తమ బంగారు భవిష్యత్తు కోసం తన రక్తాన్ని చెమటగా మార్చి మంచి జ్ఞానాన్ని ఇచ్చిన మా ఉపాధ్యాయ బృందంనకు ప్రతిరోజు మాకు మంచి పౌష్టికాహారం అందించిన మా వంట కార్మికులకు కృతజ్ఞతలు అంటూ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూడూరు ప్రాంగణంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల్ కార్యక్రమము 9వ తరగతి విద్యార్థులు ,ఉపాధ్యాయ బృందం నిర్వహించారు. ఈ సమావేశమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్ర శంకరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో అభివృద్ధి సాధించాలంటే చదువు ఒకటే మార్గమని కష్టంతో ఇష్టపడి చదివిన వారు తప్పనిసరిగా జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని ఉన్నత చదువులు చదవడానికి పదో తరగతి కీలకమని పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన వారికి మంచి కళాశాలలో అడ్మిషన్ లభిస్తుందని అది మంచి ఉన్నత విద్యను అభ్యసించాడానికి మార్గమని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతిలో 32 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని వారందరూ 100 శాతం ఫలితాలు సాధించడానికి ముందస్తుగానే ప్రణాళికలతో ఉపాధ్యాయ బృందం ప్రయత్నం చేసిందని ఉదయం సాయంత్రం ప్రత్యేక శిక్షణతో పాటు ఆదివారాలు సెలవు రోజుల్లో విద్యార్థులకు పాఠాలు బోధించారని విద్యార్థులకు సబ్జెక్టులపై ఉన్నటువంటి సందేహాలను నివృత్తి చేసుకుంటూ వారుమంచిగా పరీక్ష రాయడానికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. విద్యార్థులు స్వేచ్ఛగా ఎలాంటి భయాందోళనకు గురికాకుండా స్వేచ్ఛగా పరీక్ష రాసి మంచి మార్కులు సాధించాలని తల్లిదండ్రుల ఆకాంక్షలకు మేరకు పాఠశాలకు మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల సబ్జెక్టు టీచర్లు అందరూ విద్యార్థులకు సబ్జెక్టు పై పరీక్ష రాసే విధానంపై మార్గదర్శనం చేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో తమ జ్ఞాపకాలను, మధురస్మృతులను ఉపన్యాసాల ద్వారా తమ అనుభవాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మధుసూదన్ రెడ్డి,బద్రినారాయణ, సాయి వరప్రసాద్, శేఖర్, రమాదేవి,సాయప్ప, అపర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## నా అంత అదృష్టవంతులు ప్రపంచంలోనే లేరు

### వివాహ దినోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్, మార్చి 19 (నిఘా న్యూస్): మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి తన 49వ వివాహ వార్షికోత్సవాన్ని తన నివాసంలో అభిమానులు, కార్యకర్తలు, నాయకుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. తన భార్య కల్పనా రెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అభిమానులతో కలిసి స్టెప్పులు వేశారు. కార్యకర్తలలో జోష్ నింపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తనంత అదృష్టవంతులు ప్రపంచంలోనే లేరని, అనేక విద్యా సంస్థలు స్థాపించి మంచి మంచి డాక్టర్లను, ఇంజనీర్లను తయారు చేస్తున్నానని తెలిపారు. మేడ్చల్ నుండి పార్టీ నాయకులు భారీగా తన నివాసానికి తరలి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మున్సిపాలిటీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రాజ మల్లారెడ్డి, భాగ్యరెడ్డి, రణదీప్ రెడ్డి, అకిటి నవీన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



హబ్సిగూడ, జనవరి 19( నిఘా న్యూస్): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 21వ తారీఖున జరగబోయే పరీక్షలకు పరీక్ష సామాగ్రిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి విద్యార్థులందరికీ ఎగ్జామ్ పాడ్, పెన్ను పెన్సిల్, షార్ప్నర్, రబ్బర్, స్కేల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రిన్సిపల్, ఆఫీసర్స్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కంది ఆగి రెడ్డి సుధాకర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శ ధర్మేంద్ర నాయక్ (ధర్మా) ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్, చింతల బాబు డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్ మురళీకృష్ణ ముదిరాజ్ రాజన్న, వెంకటేష్ జావీద్, సాయి షబ్బీర్, సుమన్ నాయక్,సాయి కిరణ్, సాయి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవ జేఏసీ గ్రేటర్ అధ్యక్షుడిగా సునీల్ యాదవ్



అంబర్ పేట, మార్చ్ 19 (నిఘా న్యూస్): యాదవ జాయింట్ యాక్షన్ కమిటీ గ్రేటర్ హైదరాబాద్ నూతన అధ్యక్షుడిగా రాయిని సునీల్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదవ జేఏసీ సంఘం ముఖ్య నాయకుల చేతులమీదుగా ఆయన బుధవారం నియామాకపు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సునీల్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు సామాజిక ఆర్థిక, రాజకీయ అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. తనకు పదవిని ఇచ్చి గౌరవించిన యాదవ జేఏసీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.తన వంతు బాధ్యతగా యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. యాదవులందరూ కలిసికట్టుగా పని చేయాలని యాదవ సామాజిక వర్గం ఐక్యమత్యంతో ఉంటే మిగిలిన బీసీ సామాజిక వర్గాలు యాదవుల వెంటే నడుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ జేఏసీఅధ్యక్షుడు గంగనబోయిన పవన్ యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెట్టు సంతోష్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - సలంద్రి సాయికిరణ్ యాదవ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి - తలసాని శ్రీకాంత్ యాదవ్,సికింద్రాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు - నందిమల్ల సాయినాథ్ యాదవ్, సీతాఫల్ మండి డివిజన్ అధ్యక్షుడు - పింజర్ల అభిషేక్ యాదవ్,బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు - రాల మనీష్ యాదవ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు - సవదమోని గిరి యాదవ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు - కోట్ల సత్యం యాదవ్, గడ్డిఅనారం డివిజన్ అధ్యక్షుడు - కోట్ల నరేష్ యాదవ్, పెద్ద అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో



నారాయణ పేట, మార్చ్ 19 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని స్థానిక ఉట్కూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో దానంజయ గౌడ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి పలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని ప్రారంభించారు.

# ప్రజాస్వామ్య సంరక్షణలో.. ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం, మార్చి 19 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమే పార్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు నిస్వార్ధంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు.జీవన విధానంలో యవ్వనం చాలా ముఖ్యమైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని పెంచుకునేందుకు మంచి అవకాశం లభించిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజంలో మరో నలుగురికి సహాయం చేయాలని అన్నారు.మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధికంగా వివక్ష ఉంటుందని అన్నారు. అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, మన భారతదేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపంచం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచనలు, దేశం పట్ల వారి నిబద్ధత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌళిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్ లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయకున్ని ఎంపిక చేయాలని అన్నారు.దేశంలో మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే మనం ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రాణాలు పణంగా పెట్టి ప్రజాస్వామ్యం తెచ్చుకున్నామని, ఇటువంటి దేశాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం ఇతరులతో చర్చించాలని అన్నారు. వాస్తవాలకు అనుగుణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. జీవితంలో మనం ఇతరుల కోసం ఏం చేస్తామనే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవితా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కోట అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వనజ, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్ లు ఆర్. సీతారామారావు, కొండపల్లి శ్రీరామ్, పి దినేష్, డాక్టర్ కె.రవి కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**కూకట్ పల్లి, మార్చి 19 (నిఘా న్యూస్):** కుకట్ పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ (118) చెందిన జి.రామకృష్ణ 60 వేల రూపాయల చెక్కు మంజూరైనవి. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా అట్టి చెక్కులను బండి, బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, కృష్ణా రాజ్ పుత్, మోయిజుద్దీన్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, మల్లికార్జున యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, రమేష్ సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో




**ధర్మపురి, మార్చి 19 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎండి వకీల్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ వేసవికాలం నేపథ్యంలో కార్యాలయానికి వచ్చిన ప్రజలకు దాహం తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవికాలంలో మట్టితో తయారు చేసిన కుండలలో నీరును తాగితే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. తహసిల్దార్ వెంట నాయబ్ తహసిల్దార్ ఉదయ్ కుమార్,రెవెన్యూ ఇన్ స్పెక్టర్ లు వరలక్ష్మి,నవీన్ రావు, సీనియర్ సహాయకులు స్వరూప,జూనియర్ అసిస్టెంట్ దివ్యశ్రీ సిబ్బంది ఉన్నారు.

## కూటమి ప్రభుత్వానికి మీసేవ ఆపరేటర్ల కృతజ్ఞతలు



**శ్రీకాళహస్తి, మార్చి 19 (నిఘా న్యూస్):** రాష్ట్ర మీసేవ అసోసియేషన్ పిలుపు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం మీసేవ ఆపరేటర్లు బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బొజ్జల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మండలాలైన శ్రీకాళహస్తి అర్బన్ అండ్ రూరల్ ఆపరేటర్లు సూర్య, కిరణ్, శ్రావణ్, షామీర్, గురవయ్య, శ్యామ్, కవిత తొట్టంబేడు ఆపరేటర్లు కిరణ్, ఏర్పేడు మధు, యుగంధర్ రేణిగుంట మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీసేవ ఆపరేటర్లు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో మీసేవ ఆపరేటర్లను, ఐటీ శాఖలోకి చేరుస్తామని గౌరవ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తపరిచారు.

## బిఎస్సీ ఫిజిక్స్ తో విద్య, ఉపాధి అవకాశాలపై సదస్సు




**ఉప్పల్, మార్చి 19 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బిఎస్సీ ఫిజిక్స్ తో విద్య, ఉపాధి అవకాశాలపై సదస్సు విజయవంతంగా జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా.వి.శ్రీనివాసరావు సమన్వయ కర్తగా వ్యవహరించగా, రిసోర్స్ పర్సన్ గా చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పెండెం నాగరాజు హాజరైనారు. ముఖ్య అతిథి డా.పి.నాగరాజు మాట్లాడుతూ పిజి ఎంఎస్ సి ఫిజిక్స్, గేట్, ఐఐటీ జామ్, కేంద్రీయ, రాష్ట్ర విశ్వవిద్యాలయంలో విద్యావకాశాలు కలవని తెలిపారు. డిఆర్ డివో, ఎంజీఆర్ఐ డిఆర్డిఓ, సి ఎస్ ఐ ఆర్, ఎన్ ఎఫ్ సి, ఎన్ డి టి మొదలైన ప్రభుత్వరంగ , ప్రభుత్వేతర రంగ సంస్థలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు భౌతికశాస్త్రంతో కలవని విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది రిసోర్స్ పర్సన్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్, డా.సి.హెచ్ సత్యనారాయణ, డా.ఎన్.రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, జె.విశ్వనాథ్ కుమార్, డా.ఎస్ యమున, డా.ఆర్ చంద్రసాగర్, జి.శ్రీదేవి, పి.వెంకటేశ్వర్లు, పి.ధనలక్ష్మి, మమత, భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.

# దోమాడలో యువత మేలుకో కార్యక్రమం

- స్కూలు స్థాయి విద్యార్థులు గంజాయికి బానిసలవ్వడం దురదృష్టకరం
- పెదపూడి ఎమ్మార్వో సీతాపతి



**పెదపూడి, మార్చి 19 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం దోమాడ గ్రామంలో ఎక్సైజ్ శాఖ రెవెన్యూ శాఖ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో యువత మేలుకో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ సీతాపతి రావు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆలీ, పంచాయతీ విస్తరణాధికారి మెడపాటి సత్యనారాయణ రెడ్డి పెదపూడి ఎస్సై రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువత మత్తు పదార్థాలు వినియోగించడం ద్వారా కలిగే దుష్ఫలితాలను ప్రజలకు వివరించి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సీతాపతి రావు మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదని చెప్పారు. స్కూల్ స్థాయి విద్యార్థులు కూడా గంజా వాడకం ఈ మండలంలో ఆరు గ్రామాలలో సేవించడం చాలా ఆందోళనకు గురి చేస్తుందని దీన్ని అందరూ కలిసి అరికట్టాలని ఆయన అన్నారు. అనంతరం పంచాయతీల విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోనూ తండ్రి పిల్లలకు రోల్ మోడల్ అని,తండ్రి చేసే పనుల్ని పిల్లలు కూడా అనుసరిస్తారని పిల్లల పట్ల ప్రతి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. సెల్ఫోన్లు వారు బయటకు వెళ్లి వస్తున్న టైమింగ్స్ ప్రతిరోజు పరిశీలించుకోవాలని టీవీ సీరియల్ మత్తు నుండి బయటికి వచ్చి పిల్లలను చక్కని బాటలో నడిచే బాధ్యత తల్లి స్వీకరించాలని ఆయన అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ప్రవర్తనలో మార్పును గమనిస్తూ తగిన సూచనలు ఇవ్వాలని వారు అన్నారు. ఆలీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు వైన్ షాపులకు వచ్చి మద్యం అడిగిన వారికి షాపు వారు విక్రయించరాదని ఆ విధంగా విక్రయించినట్లు తెలిసినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ రాజు,సుబ్రహ్మణ్యం, శివరాజు,కొప్పోజు సూర్య సత్తిబాబు, కాకర గోవిందు, మద్దిపూడి దొర అబ్బాయి, పొన్నం వెంకటేశ్వరవు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమానికి కేటాయింపులు తగ్గడం ఆందోళనకరం

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం, మార్చి 19 (నిఘా న్యూస్):** సంక్షేమ రంగానికి బడ్జెట్లో కేటాయింపులు తగ్గడం శోచనీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు.బడ్జెట్ పై జిల్లా ప్రజలు అనేక ఆశలు పెంచుకున్నారని ఆశలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన జరగ లేదని ఆయన తెలిపారు.బడ్జెట్ పై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పక్షాన సురేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ఈ బడ్జెట్ దోహదం చేసే దిశగా లేదన్నారు.గత బడ్జెట్ తో పోల్చినప్పుడు వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెరిగినా రైతు భరోసాకే సగం బడ్జెట్ సరిపోతుందని గ్రామ పంచాయతీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న వేళ పంచాయతీరాజ్ శాఖకు నిధుల కేటాయింపు తగ్గించడం శోచనీయమన్నారు.నీటిపారుదల శాఖకు కేటాయించిన బడ్జెట్ నూ చూస్తే సీతారామ ప్రాజెక్టు నిర్మాణం మరి కొంత కాలం జాప్యం జరిగే అవకాశం కనిపిస్తుందన్నారు.బడ్జెట్లో అంకెల గారడీ లేకపోయినా వాస్తవ కేటాయింపులు ఆశించిన స్థాయిలో లేవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు మహిళలకు పేద, మధ్యతరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేవిధంగా బడ్జెట్ రూపకల్పన చేసి ఉండాల్సి ఉందన్నారు.మరో పక్క కేంద్రం వివక్ష ప్రదర్శిస్తున్న తరుణంలో హామీల అమలు కూడా ఒక సవాల్ గానే మారుతుందని సురేష్ అభిప్రాయపడ్డారు.సంక్షేమ రంగాలకు కేటాయించిన దానిలో ఎటువంటి కోతలు లేకుండా చూడాలని సురేష్ కోరారు.వ్యవసాయ,వైద్య, విద్య,సంక్షేమ రంగాలకు కేటాయింపులపై కమ్యూనిస్టు పార్టీ అసంతృప్తి వ్యక్తం చేస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికీ గత బడ్జెట్ తో పోల్చినప్పుడు ఫర్వాలేదనిపించినా ప్రజల ఆశలు ప్రతిఫలించే అవకాశం కనిపించడం లేదని సురేష్ అభిప్రాయపడ్డారు.

# బీసీ రిజర్వేషన్ లో దేశానికి తెలంగాణ ఆదర్శం

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణకు ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం



**శేరిలింగంపల్లి, మార్చి 19 (నిఘా న్యూస్):** దేశంలోనే తొలిసారిగా తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారు కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిందని దాని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందనగర్ డివిజన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రిజర్వేషన్ కమిటీ చైర్మన్లు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, మైనారిటీ నాయకులు షబీర్ అలీ,ఫయీమ్ ఖురేషి, రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి మంత్రులు,నాయకుల కృషి అభినందనీయమని రాష్ట్ర ప్రజల తరఫున వారికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ కుల గణన ఒక సాహసోపేత నిర్ణయం అని,త్రికరణ శుద్ధిగా లెక్క తేల్చిన ఘనత మన తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని,వందేళ్లలో జరగనిది తెలంగాణ రాష్ట్రంలో 100 శాతం సరైన లెక్కలు తేల్చారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని,బీసీలు/ఎస్సీల/మైనారిటీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా లబ్ధి పొందుతారన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,మహిపల్ యాదవ్,విరేశం గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,నరందేర్ గౌడ్,ఉరిటీ వెంకట్ రావు,మన్నెపల్లి శంబశివరావు,నందర్శన్,డివిజన్ అధ్యక్షులు అలీ,జహంగీర్,భరత్ గౌడ్,రేణుక,బాష్పక యాదగిరి,మరేళ్ల శ్రీనివాస్, డిసిసి ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్,విజయభాస్కర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్, పట్వారీ శశిధర్,సౌందర్య రాజన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్, ఓబీసీ నాయకులు హరికిషన్, రామచందర్,కంకారెడ్డి,సాయన్న,వెంకట్ నారాయణ,నర్సింగ్ రావు,దుర్గేష్,రాజా రెడ్డి,నవీన్ రెడ్డి,యాదయ్య గౌడ్,కార్తిక్ గౌడ్,ప్రణయ్ గౌడ్,సత్య రెడ్డి,కృష్ణ గౌడ్,నర్సింహ గౌడ్, హరనాథ్ గౌడ్,పరుశురాములు,యకయ్య,కుమార్ యాదవ్, యాదగిరి ,మైనారిటీ చైర్మన్ అజీమ్,నాయకులు ఆయాజ్ ఖాన్,హనీఫ్,సయ్యద్ బాబా,గఫర్, ముజీబ్, ముక్రం, జావేద్,యూసుఫ్,మౌలానా,నజీర్,సాజిద్,పాషా,అశోక్,రాంబాబు,హరి,శ్రీను,నవీన్,పద్మ రావు, లక్ష్మణ్, మల్లేష్, కృష్ణ,ప్రసాద్ ముదిరాజ్,మల్లేష్,మహేష్,రాజేష్,మహిళలు కల్పన ఏకాంత్ గౌడ్,నళిని, ప్రియదర్శిని, పార్వతి, రాజలక్ష్మి, జయ,శాంత తదితరులు పాల్గొన్నారు.




## మోరంపూడిని పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**కొత్తగూడెం, మార్చి 19 (నిఘా న్యూస్):** ములకలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ (50) మంగళవారం మృతి చెందారు.రమేష్ మృతి వార్త తెలిసి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మోరంపూడి అప్పారావును చరవాణిలో పరామర్శించి, వారి సోదరుడు మృతిపట్ల సంతాపం తెలిపారు.మోరంపూడి రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మాజీ ఎంపీ నామ ఆదేశాలు మేరకు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ,మోరంపూడి ప్రసాద్ లు బుధవారం సూరంపాలెం గ్రామం వెళ్లి మోరంపూడి అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలిపారు.వారి వెంట జగన్నాథపురం మాజీ సర్పంచ్ గడ్డం భవాని నతానిల్,సాయిన్ని సుబ్బారావు,నున్నా సత్యనారాయణ, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు తదితరులు వున్నారు.

## పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ





**వరంగల్, మార్చి 19 (నిఘా న్యూస్):** గత సంవత్సరం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 26 డివిజన్లలో కుట్టుశిక్షణ పొందిన వారికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరిగినది. 29 డివిజన్లో 40 మంది శిక్షణ పొందిన వారికి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంజిత్ రామ్మూర్తి గోపాలపూర్ వెంకన్న 29 డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్ ఎం డి జావిద్ లు పాల్గొన్నారు.

## జామియా మసీదులో బైరెడ్డి ఇఫ్తార్ విందు



**ఓర్వకల్లు, మార్చ్ 19 (నిఘా న్యూస్):** ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలోని జామియా మసీదులో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు నెల రోజులు ఉప వాస దీక్షలు గొప్ప, ఎంతో పుణ్య కార్యం అన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం నాయకులు, జామియా మసీదు కమిటీ సభ్యులకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఈద్ ముబారక్ తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ ఖాన్, హుసేన్ మియ్యా, ట్రాక్టర్ మహమ్మద్, పి.ఉసెన్ సాహెబ్, గౌండ అలీషా, అక్బర్ సాహెబ్, హుసేనాపురం టీడీపీ నాయకులు జి.కృష్ణారెడ్డి తదితరులు బైరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

### నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్



**బెల్లంకొండ, మార్చి 19 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతి కోసం ఏ ముఖ్యమంత్రి కృషి చేయని విధంగా నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తూ బీసీల ఆత్మబంధువుగా మారారని నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంకొండ మండల కేంద్రంలో నాయిబ్రాహ్మణ సంఘాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం బీసీలను నమ్మించి నిట్టనిలువునా ముంచిందని విమర్శించారు. ఆదరణ పథకాన్ని నిలిపివేసి చేతి వృత్తిదారులను కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదరణ-3 పథకాన్ని బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలను కేటాయించడంతో పాటు, రాష్ట్ర బడ్జెట్లో బీసీల సంక్షేమం కోసం 47 వేల కోట్లు కేటాయించడం హర్షనియమన్నారు. నాయిబ్రాహ్మణుల సెలున్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కేటాయించారన్నారు. అదేవిధంగా దేవాలయాల పాలక మండలిలో సభ్యులుగా నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీనిచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నామినేటెడ్ పదవుల బర్తీలో బీసీ అయిన కృష్ణయ్యను రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్గా అవకాశం కల్పించారని, అదేవిదంగా రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా విజయానందును, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా శ్యామలరావును, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును నియమించి బీసీలకు అత్యున్నత గౌరవాన్ని కల్పించారని తెలిపారు. అంతే కాకుండా బీసీల రక్షణ చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ నాయిబ్రాహ్మణులు పుల్లలచెరువు శ్రీనివాసరావు, కుందుర్తి ఏడుకొండలు, రంగయ్య, జగ్గయ్య, చిరంజీ శ్రీనివాసరావు, రాము, పుల్లలచెరువు వెంకటేశ్వర్లు, గోపి, చంద్రశేఖర్, సాంబయ్య, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల వ్యాపారస్తులకు దుకాణాలు నిర్మించాలి

### ఏఐ వైఎఫ్ మండల అధ్యక్షుడు కె.చిన్న, కార్యదర్శి ఎం.రాజు



**మంత్రాలయం, మార్చి 19 (నిఘా న్యూస్):** మంత్రాలయం, పవిత్ర పుణ్యక్షేత్రం మంత్రాలయం గ్రామం పాత ఊరు సంత మార్కెట్లో కూరగాయల వ్యాపారస్తులకు దుకాణాలు ఏర్పాటు చేయాలని బుధవారం, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే. చిన్న మండల కార్యదర్శి ఎం. రాజులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయంలో, ప్రతి గురువారం ఇక్కడ వారపు సంత జరుగుతుంది ఇక్కడ జరిగే సంతలో ప్రజలకు వారి జీవన విధానానికి సరిపోయే కూరగాయలు ఇతర వస్తువుల వ్యాపారం చేసుకోవడానికి సరైన దుకాణాల సముదాయము లేవని వారన్నారు. అంతేకాకుండాఇక్కడ వర్షాకాలంలో తీవ్ర అవస్థలు చెందుతూ నేల మీద కూర్చొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మంత్రాలయం గ్రామ పంచాయతీకి ప్రతి సంవత్సరం టెండర్ రూపంలో లక్షల్లో ఆదాయం వస్తున్న పట్టించుకునే నాథులే కరువయ్యారని వారన్నారు. ఇప్పటికైనా టెండర్ రూపంలో వచ్చిన ఆదాయాన్ని దుకాణ సముదాయాలకు,వినియోగించాలని అలాగే అక్కడ కనీస సౌకర్యాలు అయినటువంటి మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల తాసిల్దార్ కు, గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే. చిన్న, మండల కార్యదర్శి ఎం.రాజు, పట్టణ నాయకులు జి.మోహన్, డి.ఫణీంద్ర, ఎం.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి 17 వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**వలిగొండ, మార్చి 19 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో వెలసిన శ్రీ పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి 17 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మాందాపురం గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో అంగరంగ వైభవంగా వేద బ్రాహ్మణులు మంత్రోచ్చారణల నడుమ జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ నిర్మాణదాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి, సోలిపురం వెంకటరెడ్డి, డాక్టర్ రంజిత్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి తదితర గ్రామ ప్రజలు గ్రామ పెద్దల సమక్షంలో స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి యూఎస్ఏ, సోలిపురం వెంకటరెడ్డి, డాక్టర్ రంజిత్ రెడ్డి, సోలిపురం భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుసంగి రాములు, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పైళ్ళ రాజవర్ధన్ రెడ్డి, శివశాంత్ రెడ్డి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఆలయ పూజారులు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవములో కారంపూడి నర సింహాచార్యులు తదితర అర్చక స్వాములు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు కోలాట కళాకారులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి మా కళ్యాణ మహోత్సవమును విజయవంతం చేశారు.

# కీసరలో జాబ్ మేళాకు తరలి వచ్చిన మహిళలు

- ఎం ఎన్ సి లో మహిళలకు ఉపాధి అవకాశాలు
- ప్రతి నెల17,500 రూపాయల జీతం
- కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కంపెనీలో అవకాశాలు

**కీసర, మార్చి 19 (నిఘా న్యూస్):** కీసరలో నిర్వహించిన జాబ్ మేళాలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను పొందారని కీసర మాజీ ఉపసర్పంచ్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలకు మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా తెలిపారు. కొంగరకలాన్ లో సుమారు రెండు వందల ఎకరాల విస్తీర్ణంలో ఫాక్స్ కాన్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఆయన వివరించారు. నిరుద్యోగ మహిళల దృష్టిలో పెట్టుకొని ఈనెల 19వ తేదిన కీసర గ్రామపంచాయతీ వద్ద వున్నా కళ్యాణ మండపంలో మెగా జాబ్ మేళాను నిర్వహించామని తెలిపారు. అర్హత ఉన్న నిరుద్యోగ యువతులు,మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో సుమారు 30 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. ఎంపికైన మహిళలకు ప్రతి నెల 17,500 జీతం ఉంటుందని అందులో సుమారు 4 వేల రూపాయలు పిఎఫ్,ఈఎస్ఐ కోసం చెల్లింపులు ఉంటాయన్నారు. కీసర నుంచి ప్రతిరోజు కంపెనీ వద్దకు ఏసీ బస్సులో రావడం పోవడంతో పాటు టీ,టిఫిన్,భోజనం వంటి సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ప్రతి రోజు మూడు షిఫ్టుల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని,ఓ.టీ చేసిన వారికి రెండింతల వేతనం ఉంటుందని వివరించారు. పదవ తరగతి, ఐటిఐ,డిప్లమా పూర్తి చేసిన అభ్యర్థులు,ఇంటర్మీడియట్,డిగ్రీ ఫెయిల్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఎంపికైన మహిళలకు శుక్రవారం నుంచి కంపెనీ వద్దకు బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు.

# మహిళ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి



**పలమనేరు, మార్చి 19 (నిఘా న్యూస్):** బైరెడ్డిపల్లి మండలం పెద్ద చెల్లారగుంట గ్రామంలో మహిళపై దాడి చేసి గాయపరిచిన నాగమ్మ, ఉషారాణి, వెంకటప్పలపై కేసు నమోదు చేయాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ అనుబంధం మహిళా సంఘం నాయకురాలు సరస్వతి, చంద్రకళ డిమాండ్ చేశారు. అందులో భాగంగా బుధవారం పలమనేరు పట్టణంలో గల జాతీయ మానవ హక్కుల సంస్థ కార్యాలయం నందు మహిళా నాయకురాలు రుక్మిణి అధ్యక్షతన జరిగిన సంఘటనపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నాయకులు డివి మునిరత్నం, సోము రాజు, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో చెత్త విషయంపై ఇరువర్గాలకు గొడవ జరుగుతుంటే దాన్ని నివారించడానికి మధ్యవర్తిగా వెళ్లిన బిందు అనే అమ్మాయిపై ముగ్గురు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరచడం బాధాకరమన్నారు. ఎవరికైనా గొడవలు జరిగినప్పుడు మధ్యవర్తులుగా వెళ్లే వ్యక్తులు శాంతిని కోరుకుంటారే గాని గొడవలు ప్రేరేపించారని విషయం దాడి చేసిన మూరు?లు తెలుసుకోవాలన్నారు. ఓ పక్క బిందుపై దాడి చేసి మరల గాయపడిన ఆమెపై, గొడవల్లో సంబంధం లేని వ్యక్తులపై కౌంటర్ ఫిర్యాదు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. పెద్ద చెల్లారగుంటలో ఇప్పటివరకు ఈ ఘర్షణకు ప్రధాన కారకురాలైన నాగమ్మ 14 సార్లు గ్రామస్తులపై పోలీస్ స్టేషన్ లో తప్పుడు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసిందన్నారు. పార్థసారథి, మణి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం ఉన్న గ్రామంలో ఇలాంటి గొడవలు , తప్పుడు ఫిర్యాదులు చేసేవారిపై పోలీసులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బిందు విషయంలో పోలీసులు సమగ్రమైన విచారణ జరిపి కారుకులైన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం సుబ్రహ్మణ్యం, ఆనంద్, మురళి, చిన్నా, ఆదినారాయణ, బిందు,తో పాటు బాధితులు పాల్గొన్నారు.

## బృందావన్ కాలనీ కమిటీ సభ్యులకు సన్మానం



**బాలాపూర్, మార్చ్ 19 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ నూతన కమిటీ సభ్యులను కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి సన్మానించారు. కమిటీ అధ్యక్షులు పృథ్వీ రాథోడ్, వైస్ ప్రెసిడెంట్ బాల్ రాజ్ చారి, జనరల్ సెక్రటరీ రమేష్ గౌడ్, కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామిడి మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ కాలనీ వాసుల సలహాలు తీసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని వారికి సూచించారు.

## డక్ట్ కాయిల్ పైపుల దొంగల అరెస్టు






**పెబ్బేరు, మార్చి 19 (నిఘా న్యూస్):** రూ.2.52లక్షల విలువైన డక్ట్ కాయిల్ పైపులను దొంగిలించిన నలుగురు దోపిడీ దొంగలను పోలీసులు పట్టుకొని ఒక వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు పట్టణానికి చెందిన సుంకన్న(60), నాగర్ కర్నూలు జిల్లా లింగాల గ్రామానికి చెందిన మానపాటి శివ(34), గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన ఎరుకలి శివకుమార్(36),ఎరుకలి పరుశురాం(25) పెబ్బేరు మండలం తోమాలపల్లి, రంగాపురం వద్ద డక్ట్ కాయిల్ బెండలను దొంగిలించగా మహారాష్ట్రకు చెందిన గోవింద్ బుధాజీ షిండే కాంట్రాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్చి 16న పిఎల్ బి డక్ట్ కాయిల్ ఒక బెండ 1000 మీటర్ల పైపుల బెండలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి నిందితులను అరెస్టు చేసి వారు దొంగిలించిన పైపులను వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారన్నారు. కాంట్రాక్టర్ గోవింద్ బుధాజీ షిండే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరపరిచినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**వలిగొండ టౌన్, మార్చి 19 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా రోగులకు రిజిస్టర్ ఇతనికి చేశారు అనంతరం ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి మానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మానస సీనియర్ అసిస్టెంట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు. జగదీష్ ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీష్ ఫార్మసిస్ట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు. డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. సమయ పాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ శ్రీనివాసరెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో స్పెషల్ పిపిగా ప్రభాకర్ రెడ్డి



**మేడ్చల్, మార్చి 19 (నిఘా న్యూస్):** ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ట్రాయల్ డిస్పోసల్ ఆఫ్ రేప్ ఫోక్సో యాక్ట్ కు నూతనంగా నియమితులైన అడ్వకేట్ జి. ప్రభాకర్ రెడ్డిని ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికల తరఫున న్యాయం జరిగేటట్టు కేసులు వాదిస్తానని తెలిపారు. బాధితులకి, పోలీసు వారికి 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా జి ప్రభాకర్ రెడ్డిని తోటి న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.జయపాల్ రెడ్డి, టి.వెంకటేశం, సి.కృష్ణ గౌడ్, అగ్నిహోత్రారెడ్డి, చంద్రశేఖర్ మతి, రజిత యాదవ్, జి.నరేందర్ రెడ్డి, పవన్ కుమార్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్స్ లర్ గా డా. నందకుమార్



**వరంగల్, మార్చి 19 (నిఘా న్యూస్):** కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సెలర్ గా డాక్టర్ పీవీ నంద కుమార్ రెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ ప్రతిష్టను పెంపొందించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అనంతరం వర్సిటీలోని పలు విభాగాలను పరిశీలించి యూనివర్సిటీ సిబ్బందితో ముచ్చటించారు. నూతన వీసీకి రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్ డాక్టర్ మల్లేశ్వర్ జాయింట్ రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ అడ్మిషన్ కమిటీ మెంబెర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ హేమంత్ కుమార్ ఫైనాన్స్ ఆఫీసర్ ఖాలిద్ సిబ్బంది అభినందనలు తెలిపారు

## సుధా రెడ్డిని సన్మానించిన సచివాలయ సిబ్బంది



**చంద్రగిరి, మార్చి 19 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పుదిపట్లబైలు పంచాయతీకి టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి బుధవారం విచ్చేశారు. మహిళలతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డిని పుదిపట్లబైలు సచివాలయ మహిళా సిబ్బంది పూలమాల వేసి శ్యాలువ కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

### ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్




**తాండూరు, మార్చి 19 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయడానికి వెళుతున్న శుభ సందర్భంలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎండి షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్ అహ్మద్, హాజరై పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించి, ఉన్నత చదువులలో ప్రవేశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను వదిలి వెళుతున్నందుకన భావోద్వేగానికి గురయ్యారు. వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులను మింగేస్తున్న ప్లాస్టిక్ భూతం



**శామీర్ పేట, మార్చి 19 (నిఘా న్యూస్):** శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామ పంచాయతీ ఆవరణ రెండో వార్డ్. ఎస్సీ కాలనీ కి పోయే రోడ్డు పక్కన ఉన్న ప్లాస్టిక్ విష పదార్థాలతో కూడిన చెత్త డంపింగ్ గా మారింది. ఈ యొక్క విష పదార్థాలు ప్లాస్టిక్ కవర్ తిన్న పాలిచ్చే ఆవులు, గేదలు పశువులు మరణానికి గురి అవుతున్నాయి. దీనికి ఎవరు బాధ్యత వహించగలరని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది తక్షణమే ఈ చెత్తను కంప్లీట్ చేసే బాధ్యత గ్రామపంచాయతీ సిబ్బంది మాత్రమే మనది అనుకుంటే బాధ్యత అవుతుంది. నాకెందుకు అనుకుంటే గ్రామం మొత్తం కాలుష్యంగా మారుతుంది. బంధం కంటే బాధ్యత గొప్పదని ఆలియాబాద్ గ్రామ నివాసి తాడేం కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ త్రోబాల్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థి లక్ష్మీ



**రామన్నపేట, మార్చి 19 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీ లక్ష్మీ చందన ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శ్రీ లక్ష్మీ చందన తల్లిదండ్రులు వెలుగు చంద్ర శేఖర్ లింగమని గ్రామం ఎలికట్టే ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న చతిస్గడ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థినిని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, రామిని రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ లు కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### కలెక్టరేట్ ను ముట్టడించిన ఆశా కార్యకర్తలు

### ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి






**నారాయణపేట, మార్చి 19 (నిఘా న్యూస్):** ఆశా వర్కర్లకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ కనీస వేతనం 18 వేలు ను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీ వెంకట్రామిరెడ్డి, బలరామ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉదయం 7 గంటలకే ఆశా కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం ముందు చేరుకొని తమ ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల వేతనం చెల్లిస్తానని హామీ ఇచ్చిందని అన్నారు .కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశాలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. కార్మిక వర్గంపై గత ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ విధానాలే, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా వ్యవహరించవద్దని హితవు పలికారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించి పిఎఫ్ ఈయస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాల మణి గౌరమ్మ మాట్లాడుతూ ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశాలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు నిర్ణయించి వెంటనే అమలు చేయాలని, ఏఎన్ సి, పిఎన్ సి తదితర టార్గెట్లను విధించి తమను ఇబ్బందులకు గురి చేయవద్దని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్ గా నిర్ణయించి అమలు చేయాలని తదితర న్యాయబద్ధమైన డిమాండ్ల గురించి పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమని అన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆశా వర్కర్లకు కూడా పని భారాన్ని తగ్గించినట్లు అవుతుందని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ కు అందజేశారు. ప్రభుత్వం నేటి అసెంబ్లీలో ఆశ సమస్యలు పరిష్కరించని యెడల ఈనెల 21 న పి హెచ్ సి ల ముందు జరిగే ధర్నాలకు 24 న జరిగే ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశాలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ మెడలు వంచి ఫిక్స్ వేతనం సహా ఇతర హామీలు సాధించుకునే వరకు దీర్ఘ కాలం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు మమత, శ్రీదేవి ,పార్వతి అనురాధ రాధిక, విజయలక్ష్మి, నాగమణి, శశికళ, అనురాధ, ధర్మోని జ్యోతి, జొన్నల జ్యోతి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం ఉన్న బీసీలకు.. ఐదు శాతం బడ్జెట్ కేటాయింపు జరుగలేదు

### జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, మార్చి 19 (నిఘా న్యూస్):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి తెల్లారే బిసిలకు 11,405 కోట్లు కేటాయించి బిసిలను అవమాన పరుస్తూ వంచనకు గురిచేసిందని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మండి పడ్డారు. బీసీ కుల గణన లెక్కల ప్రకారం బీసీలకు బడ్జెట్ కేటాయింపు జరుగలేదని అన్నారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు 11,404 కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బీసీల దురదృష్టకరమని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ కులగణన లెక్కల ప్రకారం బీసీలకు బడ్జెట్ కేటాయింపు జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల మొదటి నుంచి కపట ప్రేమ చూపిస్తుందన్నారు. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు 5 శాతం బడ్జెట్ కూడా కేటాయించలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ సబ్ ప్లాన్ హామీని గురించి అసెంబ్లీలో ఉసే లేదన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో బీసీలకు 9 మంత్రి పదవులు ఇవ్వాలన్నారు. ప్రధానంగా బీసీలల్లో కురుమ, ముదిరాజ్ సామాజిక వర్గాలకు మంత్రి వర్గంలో చోటు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఆలోచన విధానాన్ని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లోనే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. 56 శాతం జనాభ ఉన్న బిసిలకు కేవలం 3.7 శాతం మాత్రమే కేటాయించి బిసిలను బిచ్చగాళ్లుగా ప్రభుత్వం చూస్తుందన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్



**ఏటూరు నాగారం, మార్చి 19 (నిఘా న్యూస్):** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ. డాక్టర్ శబరిష్ ఐపిఎస్. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ ఆదేశాల మేరకు,సిఐ అనుముల శ్రీనివాస్ సూచనలతో బుధవారం రోజున మండలంలో స్నీపర్ డాగ్ తో పోలీస్ సిబ్బంది వాహనాలు వ్యాపార సముదాయాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ స్నీపర్ డాగ్ సాయంతో గంజాయి లాంటి మత్తు పదార్థాలను గుర్తించడం జరుగుతుందన్నారు.యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.ఇతర ప్రాంతాల నుండి ఎవరైనా మాదకద్రవ్యాలను తరలించి విక్రయించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువతను చెడు వ్యసనాలకు బానిసలు చేసేందుకు మాదకద్రవ్యాలు సప్లై చేసి యువతను పెడదారి పట్టించినట్లయితే అట్లాంటి వారి సమాచారం పోలీస్ శాఖ వారికి అందించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల కదిలికలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితంగా భూమి పైకి చేరుకున్న సునీతా విలియమ్స్

### ప్రపంచం మొత్తం ఎదురు చూసిన ఘటన



**హైదరాబాద్, మార్చి 19 (నిఘా న్యూస్):** భారత సంతతికి చెందిన సునీత విలియమ్స్ మరో వ్యోమగామి, బూచ్ విల్మోర్ లు, పెట్టకేలకు భూమి పైకి చేరుకున్నారు దాదాపు 9 నెలల పాటు అంతరిక్షం లోనే ఉండిపోయినా వీరిద్దరూ ఎనిమిది రోజుల మిషన్ కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి.. వ్యోమనౌకలో సాంకేతిక సమస్యల కారణంగా 286 రోజులపాటు అక్కడే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్ మోర్ ఎట్టకేలకు బుధవారం తెల్లవారు. జామున భూమ్మీదికి చేరుకున్నారు. వారి కోసం ప్రత్యేకంగా పంపిన స్పేస్ ఎక్స్ క్రూ–9 డ్రాగన్ క్యాప్సూల్ మంగళవారం ఉదయం 10.35 గంటలకు ఐఎసఎస్ నుంచి విడిపోయి భూమి దిశగా పయనమైనట్టు నాసా వెల్లడించింది. అందులో సునీత, విల్‌మోర్‌తోపాటు మరో ఇద్దరు వ్యోమగాములు అలెగ్జాండర్ గోర్బునోవ్ (రష్యా), నిక్ హేగ్ (అమెరికా) కూడా ఉన్నారు. ఈ నౌక 17 గంటలపాటు ప్రయాణించి ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో బుధవారం తెల్లవారు జామున 3.27 గంటలకు దిగిందని,నాసా వెల్లడించింది. గంటకు 17వేల మైళ్ళ వేగంతో భూమిపైకి ప్రయాణించిన డ్రాగన్ క్యాప్సుల్ క్రమంగా వేగాన్ని తగ్గించుకుంటూ వచ్చింది. గంటకు వేగం 116 మైళ్ళ కు చేరుకున్నాక ప్యారాచూట్ చేర్చుకున్నా యి. దిగగానే నాసా రికవరీ బృందాలు అక్కడికి వెళ్లి వారిని వ్యోమనౌక నుంచి బయట కు తెచ్చి హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించి వైద్యపరీక్షలు చేయనున్న ట్టు తెలిపింది. దాదాపు 9 నెలలపాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో, భార రహిత స్థితిలో ఉన్న నేపథ్యంలో సునీత, విల్‌మోర్ భూమ్మీదికి తిరిగి రాగానే మామూలుగా నడవలేరని నాసా మాజీ వ్యోమగామి లెరోయ్ చియావో వెల్లడించారు. రోదసిలో ఉన్నప్పుడు శరీరంలోని రక్తం, ఇతర ద్రావాలన్నీ పైభాగంలో ఎక్కువగా చేరుతాయని దీనివల్ల భూమ్మీదికి వచ్చాక వారు నిలబడితే రక్తపోటు పడిపోయి, కళ్లు తిరిగి పడిపోతారని వివరించారు. ఈ నేపథ్యంలో వైద్యపరీక్ష లు పూర్తయిన అనంతరం సునీతకు, విల్‌మోర్‌కు ఆరువారాల పాటు రీహ్యాబిలిటేషన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తారని, నడక, కండరాల బలోపే తానికి సంబంధించి శిక్షణ ఇస్తారని, పౌష్టికాహారం ఇస్తారని వైద్యనిపుణులు తెలిపారు. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉంటే అక్కడి భారరహిత వాతావరణం వల్ల వ్యోమగాముల ఎము కల సాంద్రత తగ్గిపోతుంది. వారి కండరాలు క్షీణిస్తాయి. రక్తనాళాలు సంకోచానికి గురవుతాయి. గుండె, మెదడు, రక్తప్రసరణ వ్యవస్థ ప్రభావితమవు తాయి. మెదడులో ద్రావాలు పెరిగి వినికిడి శక్తి, చూపు మందగిస్తాయి. వ్యోమగాముల మెదడుపై ఒత్తిడి పెరిగి,'స్పేస్‌ఫ్లైట్ అసోసియేటెడ్ న్యూరో– ఆక్యులార్ సిండ్రోమ్ (శాన్స్)' బారిన పడే ప్రమాదం ఉంటుంది.

# నీటి ఎద్దడి నివారించేందుకు ఎమ్మెల్యే చొరవ చూపాలి

### సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి




**వలిగొండ, మార్చి 19 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కారం చూపేందుకు భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహాలు డిమాండ్ చేశారు. బుధవారం వలిగొండ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సర్వేనెంబర్ 29లో నీటి ఏద్దడి ఏర్పడడం తో ఆ ప్రాంతంలో ఉండే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతూ పక్కనున్న పంట పొలాల బావుల వద్ద నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వెంటనే నూతన మోటర్ ను నిర్మించేందుకు ప్రత్యేకమైన ట్రాన్స్ఫార్మర్ మరియు విద్యుత్ లైన్ ను వేయాలని, ఆ వార్డులో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వీటి పరిష్కారం కై వెంటనే చొరవ చూపి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో 12,14 వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిండిపోయి నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని దీంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని వలిగొండ పట్టణంతోపాటు మల్లేపల్లిలో అసంపూర్తిగా ఉన్న విద్యుత్ దీపాలను పూర్తిస్థాయిలో బిగించాలని డిమాండ్ చేశారు. 1,2వ వార్డులతో పాటు పట్టణంలో వివిధ చోట్ల పైపులైన్లు ఎక్కడికక్కడ పగిలిపోయి నీరు రోడ్లపై వృధాగా పారుతుందని వెంటనే లీకేజీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. సాయినగర్ లో భీమలింగం కాల్వకు ఇరువైపులా గోడలను నిర్మించాలని అన్ని వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు,పట్టణ సహాయ కార్యదర్శి నానాచర్ల రమేష్,నాయకులు వేముల లక్ష్మయ్య, కర్నాటి వెంకటేశం, శీలం ఇందిర,పట్టణ ప్రజలు లక్ష్మీనారాయణ, దామోదర్ గుప్తా,శ్రీనివాస్,శేఖర్, వెంకటేశం, పద్మ, సునీత, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీదేవికి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పూజలు





**బనగానపల్లె, మార్చి 19 (నిఘా న్యూస్):** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం నందవరం చేరుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి శ్రీ చౌడేశ్వరీదేవి దేవాలయం ఈ ఓ గాండ్ల కామేశ్వరీ, ఆలయ చైర్మన్ పాణ్యం వెంకట కుమార్ రెడ్డి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి కుంకుమార్చన, అర్చన తదితర విశేష పూజలు చేసిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి తీర్థ ప్రసాదం అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయ ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ నాయకులు ఉప్పరి అజయ్, గణపం పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డును ప్రారంభించిన బిజెపి నేతలు



**బెజ్జంకి, మర్చి 19 (నిఘా న్యూస్):** మండలం తోటపల్లి గ్రామంలోని రాజీవ్ రహదారికి అనుకొని ఉన్న రామాలయం దేవస్థానానికి వెళ్లే మార్గానికి కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేసారు. బుధవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించరు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ద్వారా బెజ్జంకి మండలానికి మరిన్ని నిధులు మంజూరు చేపించి బెజ్జంకి మండలాన్ని అభివృద్ధి జరిగే విధంగా తోడ్పడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ బెజ్జంకి మండల అధ్యక్షులు కొలిపాక రాజు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలను పరిష్కరించండి



**అరకు, మార్చి 19 (నిఘా న్యూస్):** రాష్ట్ర అసెంబ్లీలో చైర్మన్ రాష్ట్ర జిసిసి చైర్మన్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మంగళవారం కలిశారు. అరకు పాడేరు రంపచోడవరం ప్రాంతంలో ప్రజా సమస్యలపై మంత్రి లోకేష్ తో చర్చించామని శ్రావణ్ తెలిపారు.కాఫీ మిరియాల పంటలకు మద్దతు ధర కల్పించి రైతులకు మార్కెట్ సదుపాయాలు కల్పించాలన్నారు. వైద్య విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు శ్రావణ్ కుమార్ తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన కార్పొరేటర్ సుజాత నాయక్

### మేమంతా అండగా ఉంటామని భరోసా కల్పించిన అధ్యక్షులు





**ఎల్బీనగర్, మార్చ్ 19 (నిఘా న్యూస్):** హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ బుధవారం ఆదివాసి గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తో కలిసి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి .. తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వివరించారు. తనకు జరిగిన అవమానంపై పార్టీ పరంగా అండగా నిలబడాలని కోరారు. స్పందించిన మహేష్ కుమార్.. సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పార్టీ సీరియస్ గా ఉందని, సీఎం కూడా ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలనిఅధికారయంత్రాంగాన్ని ఆదేశించారని వివరించారు. పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు. బెల్లయ్య నాయక్ కూడా మాట్లాడుతూ గిరిజన మహిళను ఇలా అవమానించడం దారుణమని పేర్కొన్నారు. ఈ సమస్యపై మీరు ఒంటరి అని అనుకోవద్దని, మేమంతా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఏఐసిసి సెక్రెటరీ చల్లా వంశీచందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్ ని, సాంస్కృతిక సారథి చైర్పర్సన్ వెన్నెల గద్దర్ ని కూడా కలిశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహా యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ ,నేలపాటి రామారావు, గణేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామ్, ఓరుగంటి నరేష్, తొకటి కిరణ్, మహిళా నాయకురాలు పుష్పలీల, లతా గౌడ్, గౌరీ, అనసూయ తదితరులు ఉన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ విడుదల




**నాచారం, మార్చి 19 (నిఘా న్యూస్):** ఏప్రిల్ 5వ తేదీ జరగబోయే భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి పురస్కరించుకొని నియోజకవర్గంలో ఛలో నాచారం నినాదంతో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఉత్సవాలను కార్యనిర్వాకులు కోరపాక అంజి మాదిగ అన్నారు. నాచారం డివిజన్ న్యూ అంబేద్కర్ నగర్ వద్ద ఏప్రిల్ 5వ తేదీన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలనుభారీ ఎత్తున సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ ను రాఘవేంద్ర నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. సీనియర్ దళిత నాయకులు మాకుల సంజన్న , రాంబాబు, ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు నాచారం డివిజన్ దళిత సంఘాల కన్వీనర్ కరట శ్రీరామును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి డిఎస్ఎస్ అధ్యక్షులు, జ్ఞాన సభ వ్యవస్థాపకులు నల్లబాబు, దళిత సంఘాల జేఏసీ నాయకులు, రాఘవేంద్ర నగర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు దేవులపల్లి యాదగిరి, మురళి ఎలా సంతోష్ కుమార్, మహేష్ ప్రసన్నకుమార్ వెంకట్ రెడ్డి, భాస్కర్, అశోక్, నరేష్, మహేష్ యాదవ్, విజయ్, కొమ్మ గళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కమిషనర్ కు ఫిర్యాదు



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 19 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి తట్టి అన్నారం మత్తుగూడ గ్రామ సర్వే నెం. 122, 126 లో మున్సిపాలిటీ పర్మిషన్ లేకుండా అక్రమంగా భారీ కమర్షియల్ షెడ్లు నిర్మించిన వారిపై చర్యలు తీసుకొని తక్షణమే వాటిని కూల్చివేయాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డికి ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండలం కార్యదర్శి ఏర్పుల నరసింహ, తట్టిఅన్నారం మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్ మాట్లాడుతూ పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలో పర్మిషన్ లేకుండా అధికారులకి అనధికారులకి లంచాలు ఇస్తూ స్వేచ్ఛగా అక్రమంగా కమర్షియల్ షెడ్లు, షాపింగ్ కాంప్లెక్సు నిర్మిస్తున్నా మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తిన విధంగా చూస్తున్నారు. మత్తుగూడలో ఇంత పెద్ద భారీ షెడ్లు గత సంవత్సర కాలంగా నిర్మిస్తున్నా అధికారులు అప్పుడప్పుడు పనులు ఆపినట్టు చేస్తూ రావడం వల్ల గత రెండు నెలల నుండి షెడ్ నిర్మాణం చేసేంతవరకు అధికారుల నుండి ఎటువంటి చలనం లేదని అన్నారు. దీనివలన మున్సిపాలిటీకి రావలసిన ఆదాయం భారీగా గండి కొడుతూ అధికారులు అనధికారులు జేబులు నింపుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఆ నిర్మాణాలని కూల్చివేయాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుక్క రవికుమార్,ఎండి యాకూబ్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపుఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

### టిడిపి జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**మధిర, మార్చి 19 (నిఘా న్యూస్):** ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. బుధవారం డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.బీసీ రిజర్వేషన్ల పెంపు,ఎస్సీ వర్గీకరణతో ఎవరికీ నష్టం లేదని,ఏ వర్గానికి వ్యతిరేకం కాదని అన్నారు.జనాభా ప్రాతిపదికనఅవకాశాలనుపంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. వర్గీకరణ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి పేరు చిరస్థాయిగా నిలుస్తుంది అన్నారు.

## కర్రీ పాయింట్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నేత



**హబ్సిగూడ, మార్చి 19 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ లో ఆర్టీసీ కాలనీలో బద్రి కృతిక పాయింట్ ని యువకుల కర్రీస్ పాయింట్ ను అతిథి గా ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎటువంటి చెడు దారిలో నడువకుండా వ్యాపారంలో నిమగ్నమై మంచి అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర్ సాయి కిరణ్ గౌడ్, రఘు, చోటు, శివ,కాలనీ వాసులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సహజ పోలీ క్లినిక్, బుచ్చి బాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సీజ్

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఉమా గౌరి





**శామీర్‌పేట, మార్చి 19 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం (సి ఈ ఎ) ఉల్లంఘనలపై చర్యల్లో భాగంగా, మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. సీ. ఉమా గౌరి బాచుపల్లి వద్ద ఉన్న సహజ పోలీ క్లినిక్, బుచ్చి బాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సీజ్ చేశారు. ఈ క్లినిక్‌కు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో, ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే విధంగా అనియంత్రిత వైద్య సేవలను అందించడం గుర్తించబడింది. అధికారిక తనిఖీ సందర్భంగా, జిల్లా వైదయాధికారులు నిర్వాహకులు నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి, యాంటీబయాటిక్స్ రాయడం, ఇన్ఫ్యూషన్లు ఇవ్వడం వంటి అనుచిత వైద్యచర్యలు చేపడుతున్నట్టు బయటపడింది. అనుభవం లేని, అర్హత లేని వ్యక్తులచే నడపబడుతుందనే ఆధారంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించగా చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఆలోపథిక్ మందులు అందించడంతో పాటు, ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నట్లు తేలింది. చట్టపరమైన పరిణామాలను బహిరంగంగానే అవగాహన ఉన్నప్పటికీ, నిర్వాహకులు ఇంకా అక్రమ వైద్య సేవలు కొనసాగించడాన్ని ధృవీకరించడంతో, సహజ పోలీ క్లినిక్, బుచ్చి బాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ క్లినిక్‌ను అధికారికంగా సీజ్ చేశారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడి రిమాండ్



**మద్దూర్, మార్చి 19 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని 17 సంవత్సరాల ఓ మైనర్ బాలికను నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం బల్లు నాయక్ తండా కు చెందిన ధనావత్ పవన్ కుమార్ తండ్రి పేరు ధనావత్ బాలు (23) సంవత్సరాలు అనే వ్యక్తి ఇన్స్టాగ్రామ్ లో పరిచయం చేసుకొని ప్రేమ పేరుతో మోసగించి ఆమెను బలాత్కారం చేసినాడని బాధితురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టగా పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకొని కోస్గి న్యాయస్థానం నందు ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించారు. నిందితుడిని సబ్ జైలుకు తరలించడం జరిగిందని కోస్గి సీఐ ఏ. సైదులు తెలిపారు.

# పని ఒత్తిడి తగ్గించాలని.. పంచాయతీ కార్యదర్శుల వినతి పత్రం



**చంద్రగిరి, మార్చి19 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఎంపీడీఓ అరుణకు పంచాయతీ కార్యదర్శులు పని ఒత్తిడి–పని భారం తగ్గించాలని వినత పత్రం అందజేశారు.కార్యదర్శులు ఇచ్చిన వినతి పత్రంను ఎంపీడీఓ స్వీకరించి,పరిశీలిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పాలేరులో ప్రతి మసీదుకు లక్ష పారితోషికం

- ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్
- ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్



**పాలేరు, మార్చి 19(నిఘా న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ పురంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరైన ఈ ఇఫ్తార్ దావత్‌లో నియోజకవర్గంలోని సుమారు 1500 మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్‌ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మైనార్టీలు కోరిన అన్ని కోరికలు తీర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. కోరిక చిన్నదైనా, పెద్దదైనా వాటిని చిత్త శుద్ధితో నెరవేరుస్తామని తెలిపారు.తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస్ అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఈ పథకంలో ముస్లిం మైనార్టీలకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 40నుంచి 45మసీదులు ఉన్నాయని వాటి అభివృద్ధికి ఈ నెల 30న జరుపుకునే రంజాన్ పండుగకు ముందుగానే ఒక్కో మసీదుకి రూ. లక్ష చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కబర్ స్టాన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈద్గా ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గత ఏడాది వచ్చిన వరదల్లో తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వంతనపై చిక్కుకున్న కొంతమంది వరద బాధితులను రక్షించిన సుభానిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అతనికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# రసమయి ఫామ్ హౌస్ ముట్టడికి కాంగ్రెస్ యత్నం



**బెజ్జంకి, మార్చి19 (నిఘా న్యూస్):** మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణపై ఎల్ఓసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ లో అవినీతి జరిగిందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసత్య ఆరోపణ చేసినందుకు బుధవారం మండల కేంద్రంలో మానకొండూర్ ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.పదేళ్లు అధికారంలో ఉన్న రసమయి గుండారం రైతులకు సాగు నీరు అందించడంలో విఫలమైనారని ఆరోపించారు. ఎల్‌వోసి ప్రభుత్వ హాస్పిటల్ లో మాత్రమే ఇస్తారని విషయం తెలియక అవాకులు చివాకులు మాట్లాడుతున్నారని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అక్రమాలు జరిగితే నిరూపించాలని సవాల్ చేస్తే రాలేదని విమర్శించారు. కార్యకర్తలు రసమయి ఫామ్ హౌజును ముట్టయించే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. టీపీసీసీ నెంబర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఏం సి చైర్మన్ పులి కృష్ణ,ఎస్ ఎల్ ఎన్ గౌడ్, నందగిరి రవీంద్ర చారి, ముఖ్య రత్నాకర్ రెడ్డి, మొరంపల్లి రమణారెడ్డి, గోపగోని బసవయ్య, బొంపల్లి రాఘవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


Yashoda Infertility Clinic

యశోద సంతాన సాఫల్యత కేంద్రం

ఇప్పుడు మన మద్దూరులోనే వంధ్యత్వ చికిత్సను పొందండి

మీరు సంతానం కోసం ప్రయత్నం చేస్తున్నారా?

స్త్రీ వంధ్యత్వం ??

మగ వంధ్యత్వం??

Dr. Devendra Chavan

MBBS, MD, (OBGY) MRCOG (UK), Reproductive Medicine (Singapore) Infertility, Women's Health, Reg.No: 12-43132

Clinic Timing: Monday - Saturday 10:00 am to 01:00 pm, 03:00 am to 06:00 pm

Address: పెదిరిపాడ్ రోడ్,SBI బ్యాంక్ పక్కన, మద్దూరు, నారాయణపేట జిల్లా

For Appointment call: 7030476868 / 9552224884


# వర్గీకరణ బిల్లుపై కోర్టుకు వెళ్తాం

- వర్గీకరణను బిజెపి రాష్ట్రాలలో అమలు చేసే దమ్ము లేదు
- ఏకసభ్య కమీషన్ కాదు ఏకపక్ష కమీషన్
- మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్




**ఉప్పల్, మార్చి 19( నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ పై ఏక సభ్య కమిషన్ ను నిర్వహిస్తూ కమిషన్ ను ఉప్పల్ రింగ్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల జెండాతో మాలమహానాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదాన్ని మళ్ళీ తేవడానికే యస్సీ వర్గీకరణ బిల్లు అని వర్గీకరణను మొదట బీజేపీ రాష్ట్రాలలో చేయాలని అడిగే దమ్ము లేదు గానీ తెలంగాణలో చేశారు. బిల్లును సవాల్ చేస్తూ కోర్ట్ ను ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. ఎస్‌సి వర్గీకరణ పేరుతో ఏర్పాటు చేసింది ఏకసభ్య కమీషన్ కాదు ఏకపక్ష కమీషన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాదిగ, మాదిగ ఉపకులాల కు ఏకపక్షమైన రిపోర్ట్ అని వెల్లడించారు. శాస్త్రీయత లేని బిల్లు అది, శాస్త్రీయత ఉంటే కమీషన్ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టడం లేదు. వర్గీకరణ చేయడం, మాలలను అణిచి వేయడమే లక్ష్యంగా పాలకులు, పార్టీలు ఒకటయ్యాయని ఆరోపించారు.మాలల అస్థిత్వాన్ని దెబ్బతీయడం కోసమే ప్రభుత్వం, ప్రతిపక్షం, అన్ని పక్షాలు ఒకటయ్యాయని, మాల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి తలొగ్గారని స్పష్టం చేశారు. మాలమహానాడు ఉద్యమాన్ని పాలకులు నీరుగార్చారని ఆరోపించారు.మాలలు ప్రత్యక్ష ఉద్యమాలను చేపట్టాలి, న్యాయ పోరాటం, రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలి. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి దార సత్యం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్, రాష్ట్ర కార్యదర్శి రెడ్డిమళ్ళ కృష్ణ, నాయకులు శంకర్ బాబు,మహేష్, నరేష్, పడిగం ఆంజనేయులు,అల్లిబిల్లి మహేందర్ పడగం రామ్ నర్సయ్య, దేవుళ్ళ పురుషోత్తం, పొడిశెట్టి కృష్ణ, మంచిళ్ళ శ్రీనివాస్, కొంద్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరంలో ఫారెస్ట్ అకాడమీ ఏర్పాటు

### ఫలించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషి



**కోరుకొండ, మార్చి 19 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గంలో దివాన్ చెరువులో ఫారెస్ట్ అకాడమీ ఏర్పాటు చేయడంపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాజనగరం నియోజకవర్గం దివాన్ చెరువు వద్ద ఫారెస్ట్ అకాడమీ మంజూరు చేయడం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాజానగరం నియోజవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే పై...

# బిజెపి కార్పొరేటర్ల తిరుగుబాటు

- ఎమ్మెల్యేతో కలిసి ఏ శంకుస్థాపనల్లో పాల్గొనబోము
- మా డివిజన్ లో శంకుస్థాపనలను మేమే చేసుకుంటాం
- అల్లర్లకు తావిచ్చే విధానాలు మానుకోని పక్షంలో ప్రతి దాడులు తప్పవు
- ఎమ్మెల్యే దేవి రెడ్డిని హెచ్చరించిన బిజెపి కార్పొరేటర్లు



**హయత్‌నగర్, మార్చ్19 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని హస్తినపూర్ డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అనగారిన వర్గాల ప్రజాప్రతినిధిగా ఎదుగుతున్న నాయకురాలు. కార్పొరేటర్ సుజాత నాయక్‌పై అసభ్య పదజాలంతో రెచ్చగొడుతూ అల్లర్లకు తావిచ్చే విధంగా వ్యవహరిస్తే సహచర కార్పొరేటర్లుగా సహించేదిలేదని స్థానిక ఎమ్మెల్యేను హెచ్చరించిన ఎల్బీనగర్ నియోజకవర్గం భాజపా కార్పొరేటర్లు. మన్సూరాబాద్ డివిజన్ బిజెపి కార్యాలయంలో ఎల్బీనగర్ బిజెపి కార్పొరేటర్లు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కళ్లెం నవజీవన్ రెడ్డి వంగ మధుసూదన్ రెడ్డి రంగ నర్సింహ్మా గుప్తా బద్దం ప్రేమ్ మహేందర్ రెడ్డి మొద్దు లచ్చిరెడ్డి నాయికోటి పవన్ కుమార్ చింతల అరుణ యాదవ్ ప్రత్యేక సమావేశం నిర్వహించి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న డివిజన్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రోటోకాల్ పేరిట కావాలని రెచ్చగొట్టే మాటలతో దాడులు చేస్తామని బెదిరింపులతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్న వ్యవహార శైలిని అలాంటి సంఘటనలను పోలీసులు అదుపు చేస్తున్నా కూడా పోలీస్ శాఖను బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే తప్పుబడుతున్న తీరుపై కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి ఆదిపత్యం కోసం దాడులు చేసే సంస్కృతికి తెర లేపారన్నారు. స్థానిక ప్రజల మధ్య వివాదాలను సృష్టించే పనులను మానుకోవాలని లేదంటే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు.

ఎల్బీనగర్ నియోజకవర్గంలో జిహెచ్ఎంసి నిధులతో మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వీటిపై శాసనసభ్యుడి పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ఇకనుండి డివిజన్ల వారీగా అభివృద్ధి పనులకు మా శంకుస్థాపనలు మేమే నిర్వహించుకుంటామని మూకుమ్మడిగా అన్నారు. రాబోవు కాలంలో ఇక మీతోటి పాల్గొనేది లేదని ప్రోటోకాల్ ప్రకారంగా జిహెచ్ఎంసి మేయర్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎంపీల సహకారంతో అభివృద్ధి పనులు శంకుస్థాపనల కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొంటామని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యేకు ప్రత్యేకించి ఏ ప్రోటోకాల్ ఉండదనే విషయాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గుర్తించుకోవాలన్నారు. గతంలో అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రస్తుత కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా మాజీ కార్పొరేటర్లతో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ప్రభుత్వ పథకాలను నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారని ఇక నుండి అవి చెల్లవని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి నందికొండ గీత భాజపా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బండారి భాస్కర్ పోచంపల్లి గిరిధర్ వివిధ డివిజన్ల బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం




**కరీంనగర్, మార్చ్ 19 (నిఘా న్యూస్):** కరీంనగర్‌లోని స్థానిక జ్యోతినగర్‌లో గల కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేసిన పథకాలు, అమలు చేయబోతున్న వాటి గురించి చర్చించిన కాంగ్రెస్ ఇంచార్జ్ పి శ్రీనివాస్. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నేడు రాజీవ్ యువ వికాసం,బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల సవరణ బిల్లు ఆమోదం రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల మొదలగు వాటి గురించి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసి, దిశ నిర్దేశం చేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండలం అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, కరీంనగర్, కొత్తపల్లి మండలాల అన్ని గ్రామాల అధ్యక్షులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలను అవమాన పరిచిన బడ్జెట్

### ఇదెక్కడి సామాజిక న్యాయం : విక్రమ్ గౌడ్



**మల్కాజ్గిరి, మార్చి 19 (నిఘా న్యూస్):** 2025–2026 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ విద్యార్థి సంఘము జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ రూ.3,04,965 కోట్ల బడ్జెట్లో 56 శాతం ఉన్న బీసీలకు కేవలం ముష్టి వేసినట్లు 3.74 శాతం రూ.11,405 కోట్లు కేటాయించి బీసీలను అవమానపరిచారని అన్నారు. ఈ బడ్జెట్ బీసీలకు ఏ విధంగా ఏ మూలకు సరిపోతాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్న మీరు బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ఎందుకు ఈ వివక్షత చూపిస్తున్నారు. బడ్జెట్లో ఇంత తక్కువ నిధులు కేటాయించడంలో ఆంతర్యమేమిటి ఇది వివక్షత కాదా అని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారము ప్రతి సంవత్సరము బీసీలకు 20వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. ఇప్పటికే బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు దాదాపు ఆరు వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని, ఒక్క బీసీ గురుకులాలకు కూడా సొంత భవనాలు లేవని కాబట్టి 40వేల కోట్లతో బడ్జెట్‌ను సవరించైనా సరే బీసీలకు బడ్జెట్‌ను పెంచాలని విక్రం గౌడ్ డిమాండ్ చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com